

సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఎస్పీ అపూర్వరావు

# ప్రగతి నివేదన సభాస్థలం పరిశీలన

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్7: ఈ నెల 10 మిర్యాలగూడలో నిర్వహించనున్న ప్రగతి నివేదన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ పాల్గొననున్న దృష్ట్యా సభాస్థలాన్ని ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఎస్పీ అపూర్వరావు శనివారం పరిశీలించారు. స్థానిక ఎన్నెస్పీ మైదానంలో సభా ఏర్పాట్లను వారు పరిశీలించారు. సభకు బందోబస్తుపై చర్చించారు. దాంతోపాటు మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల స్థలాలను కూడా పరిశీలించారు. వారి వెంట ఎస్బీ డీఎస్పీ సోమ నారాయణ్‌సింగ్, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, సీఐలు రాఘవేందర్, సత్యనారాయణ, నర్సింహులు, ఎస్ఐ నర్సింహులు పాల్గొన్నారు.

**కేటీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలి**

దామరచర్ల : ఈ నెల 10న మిర్యాలగుడలో జరిగే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దామరచర్ల మండలం గోన్యాతండా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా జరుగలేదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరించి భాస్కర్‌రావును మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ప్రకాశ్ నాయక్, సర్పంచులు సచిన్, రాంసింగ్, నాయకులు సైదానాయక్, శ్రీనివాస్, రవీందర్, గోవింద్‌నాయక్, లచ్చునాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

**ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

**రూ.30 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

చందంపేట, అక్టోబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఉమ్మడి చందంపేట మండలంలో రూ.30 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. చందంపేట మండలంలోని గన్నెర్లపల్లి గ్రామంలో మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, ధర్మతండాలో రూ.1.12 కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మండలంలోని కోరుట్ల గ్రామం నుంచి కంబాలపల్లి వరకు రూ.5.48 కోట్లతో బీటీ రోడ్డు మరమ్మతు పనులకు, తెల్దేవర్‌పల్లి నుంచి బండకిందితండా వరకు రూ.1.68 కోట్లతో బీటీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని, పేదల కోసం అనేక పథకాలు అమ్లు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తుండగా తాజాగా అల్పాహారం అందించే పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాకే సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి చెందిందని, పేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందన్నారు. ప్రస్తుతం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం ద్వారా పేద విద్యార్థులకు సైతం వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. అనంతరం హంక్యతండాలో రూ.20 లక్షలతో చేపడుతున్న సీపీ రోడ్డు పనులకు, రూ.20 లక్షలతో చేపడుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్, జడ్పీటీసీ నేనావత్ బుజ్జీలచ్చిరాం, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ముత్యాల సర్వయ్య, యాసాని రాజవర్ధన్‌రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్‌కృష్ణ, సర్పంచులు కొర్ర మంగమ్మారమేశ్, నాగార్జున్, మర్ల శ్రీశైలం, బొల్లు రామకృష్ణ, మాధవరం శంకర్‌రావు, ఎంపీడీఓ రాములునాయక్, ఏఈ రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఆంజనేయులు, రవి, వెంకటయ్య, బాలవద్ది రాజు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

**నేరేడుగొమ్ము మండలంలో..**

నేరేడుగొమ్ము మండలంలోని గువ్వలగుట్ట నుంచి నక్కదుబ్బతండా వరకు రూ.2కోట్లతో బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. మండలంలోని వైజాక్ కాలనీ, పెద్దమునిగల్, కొత్తపల్లి, పెద్దమునిగల్, పేర్వాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ బాలూనాయక్, వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, నాయకులు వడ్త్య బాలు, నజీర్, బావోజీ, రవీందర్‌నాయక్, పంబాల అంజయ్య, నాగునాయక్, శ్రీనునాయక్, నెహ్రూనాయక్, దేవానాయక్, అర్జున్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు మద్దతుగా తీర్మానం

చందంపేట : రాబోయే ఎన్నికల్లో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ చందంపేట మండలంలోని వెల్మగూడెం గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం గ్రామస్తులు సమావేశమై తీర్మానం ఆమోదించి సర్పంచ్ గోసుల కవితాఅనంతగిరికి అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో తాము లబ్ధి పొందుతున్నామని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నామని తెలిపారు. అందుకే దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామల్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సర్పంచ్ కవితాఆనంద్‌కు తీర్మాన పత్రాన్ని అందిస్తున్న గ్రామస్తులు

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు అవార్డు

నల్లగొండ సిటీ, అక్టోబరు 7: రాఖీ, శ్రావణమాసం పండుగల సందర్భంగా ఆదాయ సమపార్జనలో ఆర్టీసీ నల్లగొండ రీజియన్ రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. దాంతో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో ఆర్ఎం శ్రీదేవి, డిప్యూటీ ఈఎంఓ మాధవి, నల్లగొండ డిపో మేనేజర్ రామ్మోహన్‌రెడ్డిని ఘనంగా సన్మానించి అవార్డులు అందించారు.



ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నల్లగొండ ఆర్ఎం శ్రీదేవి

## చిన్నారి వైద్యానికి విద్యార్థుల సాయం

రామగిరి, అక్టోబర్ 7: నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన తుపాకి శంకర్ కుమార్తె హర్షిత(2) కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నది. ఆమెకు హైదరాబాద్‌లోని బసవతారకం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కేంద్రంలోని సాగర్‌రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు తమ వంతుగా ఆర్థిక సాయం అందించారు. సహచర విద్యార్థులతో కలిసి సేకరించిన రూ. 50వేల నగదును శనివారం పాఠశాలలో హర్షిత తండ్రి శంకర్‌కు అందించారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నాగేశ్వర్‌రావు, యాదయ్య అభినందిచారు.



హర్షిత తండ్రికి నగదు అందిస్తున్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు

## రామకోటి కుటుంబానికి ఎమ్మెల్యే కంచర్ల ఆర్థిక సాయం

నల్లగొండ సిటీ, అక్టోబర్ 7: కనగల్ మండలం ఇరుగంటిపల్లికి చెందిన వల్కి రామకోటి అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి కుటుంబానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రూ. 10వేల ఆర్థిక సాయం అందించగా బీఆర్ఎస్ నాయకులు శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవ్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, జనరల్ సెక్రటరీ జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లికంటి రాజు, సర్పంచ్ రాజేశ్వరీయాదయ్య పాల్గొన్నారు.

## 9న నల్లగొండ మండలంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పర్యటన

నల్లగొండ రూరల్, అక్టోబర్ 7 : ఈ నెల 9న నల్లగొండ మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనలకు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దాంతో పాటు పలు గ్రామాల్లో పల్లె దవఖానలు, బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు, రైతు వేదికలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## కళాభారతికి రూ.93 కోట్లు

- నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ
- ఈ నెల 2న శంకుస్థాపన చేసిన మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి
- ఏడాదిలోపు పూర్తి చేసేలా ప్రణాళికలు

నీలగిరి, అక్టోబర్ 7 : నల్లగొండ జిల్లా కేంద్రంలో కళాభారతి(టౌన్‌హాల్) నిర్మాణానికి అవసరమైన రూ. 93 కోట్లను విడుదల చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 2న నల్లగొండ పట్టణ పర్యటనకు వచ్చిన మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి కళాభారతి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న టౌన్‌హాల్ శిథిలావస్థకు చేరింది. అయితే పోరాటాలతో పాటు కళలకు పుట్టినిల్లుగా ఉన్న నల్లగొండ జిల్లాలో కళాభారతి ఏర్పాటు అవసరాన్ని గుర్తించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం అత్యాధునిక సదుపాయాలతో కూడిన కళాభారతి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దాంతో పాటు నిధులు కూడా విడుదల కావడంతో జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో కళాభారతి నిర్మాణానికి కేటాయించిన స్థలంలో ఆధునిక టెక్నాలజీతో, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా నిర్మాణం చేపట్టనున్నారు. ఏడాదికాలంలో కళాభారతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారు.

## అల్పాహారంలో మెనూ పాటించాలి : ఆర్డీఓ

రామగిరి, అక్టోబర్ 7: సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకంలో ప్రభుత్వం సూచించిన మెనూను తప్పక పాటించాలని ఆర్డీఓ రవి సూచించారు. నల్లగొండలో పద్మానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అల్పాహార పథకం అమలును శనివారం ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంటన ఎంఈఓ అరుంధతి, ప్రధానోపాధ్యాడు నవ్వ దమనేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థికి బ్రేక్‌ఫాస్ట్ వడ్డిస్తున్న ఆర్డీఓ రవి

**WANTED TRAINED TEACHERS**

1) To take IIT & NEET Foundation/Olympiad classes from class VI to X in Mathematics, Physics, Chemistry, and Biology.
**Remuneration :** Best in industry.
2) Trained Pre Primary, Primary & High School teachers for **Hindi, Telugu, Science, Social Studies, English, Art & Craft, and P.E.T.(Primary)**
3) **Dance and Vocal Music.**

Apply on or before **14th October, 2023** in person with Hand written application, mobile Number with latest Passport size Photograph along with all the Photostat copies of testimonials.
**Mode of Selection:** Written Test, Demo Class and Interview.

Correspondent :
**THE NALGONDA PUBLIC SCHOOL**
(Affiliated to CBSE, New Delhi)
# 6-2-907, Meerbagh Colony, Hyderabad Road, Nalgonda (T.S.)-508001.
Phone No. 08682 - 224784, Mobile No. 8309824107
Email: tnpsdes@gmail.com